ప్రకాశం జిల్లా తేదీ: 16.07.2025

**మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బెట్టింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ గారు**

**మాదకద్రవ్యాలకు బానిసలైతే బ్రతుకు బుగ్గిపాలే: జిల్లా ఎస్పీ గారు.**

**డ్రగ్స్ కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్: జిల్లా ఎస్పీ గారు.**

**గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు**

**సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి మీ విలువైన ధనాన్ని కాపాడుకోండి:జిల్లా ఎస్పీ గారు**

**అత్యాశలకు పోయి సైబర్ నేరాలలో బాధితులు అవ్వద్దు: జిల్లా ఎస్పీ గారు.**

గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, అలాగే సైబర్ నేరాలు మరియు బెట్టింగ్ అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ గారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సమాజంలో యువత చాలా ముఖ్యమని, యువత మంచి నడవడితో ఉంటే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి ధనాన్ని కాజేస్తున్నారన్నారు. ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ ట్విట్టర్ ల ద్వారా జరిగే మోసాల గురించి, ఓటిపి, ఎస్ఎంఎస్, డిజిటల్ అరెస్ట్, ప్రభుత్వ స్కీం ద్వారా, వివిధ ఆన్లైన్ లింకుల వలన జరిగే నేరాలు గురించి, ఫోన్లు చేసి లింకులు పంపించి క్లిక్ చేయమనే మోసాలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్ మోసాల గురించి, KYC అప్డేట్ చేస్తామని చేసే మోసాల గురించి, జాబులు ఇప్పిస్తాం అని నమ్మించి మోసం చేసే వారి గురించి మరియు ఇతర స్కామ్ ల గురించి విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఎక్కువగా చదువుకున్న వాళ్ళే మోసపోతున్నారన్నారు. మన యొక్క సమాచారం తెలుసుకొని ఎక్కడైతే భయపడుతున్నామో చేసుకొని మనల్ని భయపెట్టడం జరుగుతుందని, మన ఫోన్ లో ఉన్న డేటా ఫోటోలు మరియు ఇతర సమాచారం తీసుకోని బెదిరించి డబ్బులు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు, ఎవరైనా సైబర్ నేరాల వల్ల నగదు పోగొట్టుకున్నప్పుడు భయబ్రాంతులకి లోనవకుండా తక్కువసమయంలో“గోల్డెన్ అవర్” విషయాన్నీ వెంటనే 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాల గురించి

అవగాహన కలిగి ఉండాలని, డబ్బులను ఎవరూ ఊరకనే ఇవ్వరన్న విషయాన్ని గుర్తించుకోవాలని, అత్యాశలకు వెళ్ళి మోసపోకూడదని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు, నియమాలు పాటించాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలను కోరారు.

బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించి, వారిని ఈ దుష్ప్రవర్తన గురించి జిల్లా ఎస్పీ గారు వివరించారు. బెట్టింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని, ఇది ఒకసారి అలవాటు పడితే విద్యలో మనసు నిలవదు, కుటుంబానికి భారమవుతుంది. ఆర్థికంగా, మానసికంగా నష్టపోతారని, విద్యార్థులకు ఉన్న సమయం విలువైనదని, దాన్ని సరైన దిశలో వినియోగించుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలకు ఎదగాలన్నారు.

గంజాయి మరియు మాదకద్రవ్యాలు వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఒక్క సారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయట పడడం అంత సులువు కాదన్నారు. కొందరు డ్రగ్స్ బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలన్నారు. ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే పోలీస్ శాఖ నుండి సహాయం చేస్తామని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడుట చట్ట రీత్యా నేరమని, డ్రగ్స్ సేవించినా, విక్రయించిన, రవణా చేసినా కఠిన శిక్షలు వేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు గంజాయిని అరికట్టుటకు ఐజి నేతృత్వంలో ప్రతి జిల్లా లో ఈగిల్ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 42 కేసులను నమోదు చేసి 250 మందిని గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. కళాశాలల్లో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు సుధాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్, హాజరత్తయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆంధ్ర

కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ నిర్మలా మణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా హర్ష ప్రీతం దేవ్, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.











